నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

ఘనంగా గట్టు జాతర

- గట్టు చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-గండీడ్



మండల పరిధిలోని జానంపల్లి సమీపంలో గల చెన్నారాయుడిగుట్టలో వెలిశారు.గట్టు జాతరగా ప్రసిద్ధి చెందిన శ్రీ చెన్నకేశవస్వామి. శ్రావణమాసం చివరి శనివారం ప్రతిఏటా నిర్వాహకులు జాతర ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం మండల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యా నాయక్ నూతన గృహప్రవేశం పంచాంగం తండాలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మాజీజడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు,బీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ సముద్రం చెరువు జాతీయ రహదారి బ్రిడ్జిల పరిశీలన

నవతెలంగాణ- హన్వాడ



మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలోని ఏమసముద్రం చెరువు భారీ వర్షాలకు నిండుతుంది. చెరువును శనివారంతహసీల్దార్ కిస్తీ నాయక్, మండల గిర్దవారి సాదక్,పోలీసులు యాదయ్య పరిశీలించారు ఆసందర్భంగా వారు మాట్లాడుతూ చెరువు నిండితే వాగులు ఉధృతంగా ప్రవహిస్తా యన్నారు. నీటి ప్రవాహానికి 167 జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్డు మర మ్మతు పనుల బ్రిడ్జిలు తెగిపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకు జాతీయ రహదారి సిబ్బందిని పంచాయతీ అధికారులు చెరువుల వాగుల దగ్గర ఉన్న రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తహసీల్దార్ వెంట నాయకులు బెస్త యాదయ్య, నీరటి శ్రీనివాసులు ,కురుమూర్తి గౌడ్ ,డబ్బా కేశవులు, కటికే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని సీపీఎస్ఈ యూ జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ.ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నట్లు వెల్లడించినట్లు వారు తెలి పారు. మరోసారి ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావి స్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో, జిల్లాప్రధాన కార్యదర్శి కే.యం.చంద్రకాంత్, జిల్లా బాధ్యులు విజయ్,లక్ష్మయ్య ఖాదర్, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్



రాజాపూర్ మండలంలో నాన్ చెరువు తండాకు చెందిన నేనావత్ వెంకట్ నాయక్(45) , ఖానాపూర్ గ్రానికి చెందిన మహమ్మద్ ఖాజా బీ(82) అనారోగ్యంతో మరణించారు. మృతుల కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు.అనంతరం నేనావత్ వెంకట్ నాయక్(45) ,మహమ్మద్ ఖాజా బీ(82)ల అంత్యక్రియల ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు చొప్పున ఆర్థిక సహాయన్ని యువ సేన సభ్యుల ద్వారా అందించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాతవత్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ రవి నాయక్, ఈద్గాన్ పల్లి మాజీఎంపీటీసీ వెంకట్‌నాయక్, రాజాపూర్ మండల్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్అధ్యక్షులు పాండు నాయక్, జగన్ నాయక్, శంకర్ నాయక్, జగన్ నాయక్, రెడ్యానాయక్ , ముస్తాఫా, ఇబ్రహీం, రషీద్, హాశం, సలీం, మొహమ్మద్ ఖాన్, మైను, శంషు, సిరాజ్, గారిబ్, దస్తగిర్, గౌస్,గ్రామస్తులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2న సీతాఫలాలు సేకరణకు వేలంపాట

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహమ్మదాబాద్ రేంజ్‌లో ఉన్న ఈ ఏడకి సంబంధించిన సీతాఫలాలు,సేకరించుటకు వీఎస్ఎస్ లకు కేటాయించిన అటవీ ప్రాంతం మినహా ఆసక్తి గలవారు సెప్టెంబర్ 2న ఉదయం 11 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో డీఎఫ్ఓ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటకు రూ.5 వేలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని అటవీశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

బొటానికల్ గార్డెన్ అభివృద్ధి తీరు ఆకర్షించింది



నవతెలంగాణ జడ్చర్ల

గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. సుకన్య, గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య వైస్ ప్రిన్సిపాల్ శ్రీని వాసులు వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. నర్మద అన్నారు.స్థానిక డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో తెలంగాణ బొటానికల్ గార్డెన్ ని అనుబంధం గా ఉన్న జీవవైవిధ్య పరిశోధనా విద్యాకేంద్రంను తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడెమీ లో శిక్షణ పొందుతున్న 35వ బాచ్ బీట్ ఆఫీసర్లు 33 మంది సందర్శించారు.గార్డెన్ లోని వివిధ భాగాలను సదాశివయ్య చూపించి వివరించారు.బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్ లో ఉన్న పాములను, అక్కడ భద్రపరచిన అతిపెద్ద పాము కుబుసాన్ని గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన తెలంగాణ రాష్ట్ర హెర్బేరియంను సందర్శించారు. అనంతరం శిక్షణా అధికారులు మాట్లాడుతూ తెలంగాణ బొటానికల్ గార్డెన్ ను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. గార్డెన్ అభివృద్ధి చేసిన తీరు ఆకర్షించిందన్నారు. విద్యార్థుల పాత్రపై హర్షం వ్యక్తం చేశారు. శిక్షణాధికారుల సమన్వయకర్త రామమోహన్ మాట్లాడుతూ మేమంతా అటవీశాఖ లో పనిచేస్తున్నా ఎక్కువ అడవుల సంరక్షణ గురించి తెలుసుకోలేక పోతున్నామని తెలిపారు. కానీ ఈ కళాశాలలో ఏర్పాటు చేసిన తెలంగాణ బొటానికల్ గార్డెన్ ఒక్కటీ చూస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రాంతాల్లో ఉన్న అడవులు చూసినట్టే అన్నారు. అంత అద్భుతంగా గార్డెన్ ఉందన్నారు. కార్యక్రమంలో విద్యార్థి రాహుల్, వాలంటీర్లు అనసూయ, ఇందు పాల్గొన్నారు.

నేడు పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత 14సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది.2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటికి అందజేయనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో ఆదివారం ఉదయం పదిగంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్ర మానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

' ప్రభుత్వ భూములను కాపాడండి '



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, అక్రమ కబ్జాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మెన్ ఆనంద్ కుమార్ గౌడ్ కలెక్టర్, ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. శనివారం కౌన్సిలర్స్ బృందంతో కలిసి సర్వేనెంబర్ 523 ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ పట్టణంలోని క్రిస్టియన్ పల్లెలో గల సర్వే. నం.523 గల ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని లాభ పడాలనే దురుద్దేశంతోగత అధికార పార్టీ నాయకుల అండ దండలతో కుట్ర పన్ని దొంగ పట్టాల సృష్టించారని వారి దృష్టికి తీసుకుపోయారు. నేరుగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ భూమిని ఆక్రమించి లబ్దిపొందారు లకు ఇచ్చారని తెలిపారు.దళారులను వదలకుండా, దొంగ పట్టాలను అమ్మిన వారిని, ఈ దుచర్యలకు పాల్పడిన వారిని నేరపూరిత చర్యగా పరిగణించి, తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో...పీసీసీ కార్యదర్శి వినోద్ కుమార్,లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రీ, వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్ కౌన్సిలర్స్ తిరుమల వెంకటేష్, భాష, మోసిన్, అంజత్, వెంకట్ రాములు, ప్రశాంత్, యాదగిరి గౌడ్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతా- పూత

వర్షార్పణం

- పాలమూరులో అతివష్టిని తలపిస్తున్న వర్షాలు
- శ్రీశైలానికి భారీ వరద..
- కొల్లాపూర్ మండలంలోని ముక్కిడిగుండంలో అందకారం ఎగువ నుంచి మరో 5 రోజుల పాటు.. ఇదే వర్షం
- పత్తి కంది పంటకు భారీ నష్టం
- భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక
- శ్రీశైలం సాగర్ ,జూరాలలో రెండో రోజూ గేట్లు ఓపెన్
- తడిసి ముద్దయిన పల్లెలు

ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తి కంది పంటలు అతివష్టి కారణంగా వర్షార్పణం అయ్యాయి.తరచుగా కురుస్తున్న వర్షాల వల్ల పూత రాలిపోతుంది.పత్తి కాయలు మురిగిపోతున్నాయి.మరో రెండు రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే ఖరీఫ్ సాగుకు భారీ నష్టం వాటిల్లి అవకాశాలు ఉన్నాయి.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

శుక్రవారం సాయంకాలం నుండి మొదలైన వర్షం శనివారం పొద్దస్తమానం రాత్రి పొద్దుపోయేదాకా కురిసింది. దీంతో ఇప్పటికే కాలువల ద్వారా నిండిన చెరువులు అలుగులు పారుతున్నాయి. శ్రీశైలం జూరాల నాగార్జునసాగర్ నిండు కుండల తలపిస్తున్నాయి. ఎగువన ఆలమట్టి నుంచి శ్రీశైలం జలాశయానికి భారీ ప్రవాహం వచ్చి చేరుతోంది. నాగార్జున సాగర్, పులిచింతల గరిష్ఠ మట్టానికి చేరాయి.ఆలమట్టిలో 129.72 టీఎంసీలకు గాను 122.1 టీఎంసీల నిల్వ ఉంది.ప్రాజెక్టులోకి 1,66,760 క్యూసెక్కుల ప్రవాహం వస్తుంటే.. నీటిపారుదల శాఖ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో 1,76,540 క్యూసెక్కులను కిందకు వదిలేస్తున్నారు. నాగార్జున సాగర్‌లోనూ వరుసగా రెండోరోజు మొత్తం 26 గేట్లనూ ఎత్తి వేశారు.ఎగువ నుంచి మరో ఐదు రోజులు భారీ వరద రానుందని కేంద్ర నీటిపారుదల శాఖ అప్రమత్తం చేసింది.

ప్రాజెక్టుల్లో నీటి మట్టాలు

ప్రాజెక్టు గరిష్ఠ నిల్వ ప్రస్తుత నిల్వ ఇన్‌ఫ్లో ఔట్‌ఫ్లో, ఆలమట్టి గరిష్ఠ నీటి నిల్వ 129.72 టీఎంసీలు గరిష్ఠ నీళ్ళు 122.10 క్యూసెక్కుల ప్రస్తుత నిలువ 1,75,000 అవుట్ ఫ్లో 1,75,000 ఇన్ ఫ్లో ఉంది నారాయణపూర్ 37.64 గరిష్ఠ నీటినిల్వ కాగా 31.97 కాజా నీటినిల్వ ఉంది.1,85,000 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వస్తుండగా 1,78,500 క్యూసెక్కులు బయటకు వదులుతున్నారు.జూరాల 9.657 టీఎంసీలు గరిష్ఠ నిల్వగా 8.3 జీఎంసిల నీటి నిల్వ ఉంది.3,21,000 క్యూసెక్కులు వస్తుండగా3,31,047 బయటకు వదులుతున్నారు.తుంగభద్ర 105.79 గరిష్ఠ నీటి నిల్వ కాగా 92.94 టీఎంసీ నీటినిల్వ ఉంది.31,061 క్యూసెక్కులు వస్తుండగా 10,444 బయటకు వదులుతున్నారు. శ్రీశైలం 215.807 గరిష్ఠ నీటి నిల్వగా 213.882 టీఎంసీల నీటి నిల్వ ఉంది.3,29,203 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టు లకి వస్తుండగా 3,82,112 గేట్ల ద్వారా బయటకు వదులుతున్నారు. నాగార్జున సాగర్ 312.05 టీఎంసీల గరిష్ఠ నీటిపరిమితిగా 309.057 నీటి విలువ ఉంది. 3,48,024 ప్రాజెక్టుల్లోకి వస్తుండగా 3,12,097 క్యూసెక్కులు బయటకు వదులుతున్నారు. పులిచింతల 45.77 టీఎంసీల గరిష్ఠ నీటి పరిమితి కాగా 38.646 నీటి నిల్వ ఉంది.2,65,287 ప్రాజెక్టు లోకి వస్తుండగా 3,11,648 బయటకు వదులుతున్నారు. ప్రకాశం బ్యారేజీ 3.07 టీఎంసీల గరిష్ఠ నీటి పరిమితిగా 3.07 టీఎంసీల నీరు నిల్వ ఉంది. 3,36,169 క్యూసెక్కులు ప్రాజెక్టులకు వస్తుండగా 3,36,169 బయటకు వదులుతున్నారు.



తిమ్మాజీపేటలో మునిగిన పంట



ముక్కిడిగుండం కరెంట్‌లేక ప్రజల ఇబ్బందులు



పొంగుతున్న గండీడ్ వాగు..

నేడు, రేపు ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు

వాతావరణ కేంద్రం రాష్ట్రంలో శని, ఆదివారాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో భారీ, మరికొన్ని జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ ఆదివారం భారీ వర్షపాతం నమోదైంది.అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. సెప్టెంబరు 2,3 తేదీల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం గద్వాల, మహబూబ్‌నగర్ నాగర్ కర్నూల్ ,హైదరాబాద్ నగరంతో పాటు పలు మండలాల్లో వర్షం దంచికొట్టింది. నాగర్ కర్నూల్ లో 24 గంటల్లో కూర్చున్న వర్షపాతం సగటున 52.3 సెంమీ, తిమ్మాజిపేట్ 34.44 సెంమీ వర్షపాతం పెద్ద కొత్త పెల్లిలో 100 లింగాలలో 86 కోడేరు లో 81 నాగర్ కర్నూల్‌లో 698 కల్వకుర్తిలో63.4 బల్మూరులో 59.9 బిజినపల్లి ల 65.2 తాడూరులో 46.4 ఉర్కొండలో 41.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది నారాయణపేట జిల్లా మక్రికల్ లో 8.6, ఉట్కూర్ 8.46 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

అతివృష్టితో నష్టం

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల పత్తి ,కంది ,పంటలకు భారీ నష్టం జరిగిందని రైతులు తెలిపారు. ముఖ్యంగా పూత ఖాతా వచ్చే దశలో కురుస్తున్న వర్షాల వల్ల పూత రాలిపోవడం కాయలు మునిగిపోయాయని చెప్పారు.సగటున 52 సెంటీమీటర్ల వర్షపాతం కురవడంతో పాలమూరు జిల్లా తడిసి ముద్దయింది.ప్రాజెక్టుల నుంచి నీరు వస్తుండడంతో చెరువులు కళకళలాడుతున్నాయి.ఇంతటితో వర్షాలు వాడకపోతే పత్తి, మిర్చి, కంది, మొక్కజొన్న వంటి పంటల 50 శాతానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు అన్నారు.



నేటి మళ్లింపు చర్యలు చేపట్టాలి

జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల పంట పొలాలు నీరు చిత్తులేసి అవకాశాలున్నాయి.ముఖ్యంగా దువ్వ నల్లరేగడి భూములు వర్షానికి తట్టుకోవు. ఈ భూముల్లో పంటలు వేసిన రైతులు పొలాల్లో ఆగిన నీటిని కింది ప్రాంతానికి తరలించాలి. వర్షం తాకిడికి పడిపోయిన పత్తి మొలకలను నిలబెట్టాలి.మరో రెండు రోజులు వర్షాలు ఉన్నట్లు తెలుస్తుండడంతో రైతులు పంట పొలాల్లో సమీప వ్యవసాయ అధికారి సలహాలు సూచనలు పాటించి జాగ్రత్తలు తీసుకోవాలి.

చంద్రశేఖర్, డీఏ ఓ ,నాగర్ కర్నూల్

వర్షాలకు పొంగిపొర్లుతున్న వాగులు



నవతెలంగాణ-గండీడ్

మండల వ్యాప్తంగా రాత్రినుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.రుసుంపల్లి,చిన్నవార్వాల్ చెక్ డ్యామ్ వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.సాలార్ నగర్ ప్రాజెక్ట్ లోకి భారీ వరద నీరు వచ్చి చేరుతుంది.రెండు రోజుల్లో ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండవచ్చని రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.గత కొన్ని రోజులుగా వర్షం పడకపోవడంతో ఈసారి వరి,వేరుశనగ పంటలకు నీరు అందకఇబ్బంది కలుగుతుందేమో అని ఆందోళన చెందారు.వర్షం పడడంతో వేరుశనగ సాగుకు ఈ వర్షం అనుకూలంగా ఉంటుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లాఎస్పీ జానకి ధరావత్ ఆదేశాల మేరకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకుండా సురక్షితమైన ప్రాంతాల్లో ఉండాలని కోరారు.విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే,విద్యుత్ అధికారులకు గాని, గ్రామ అధికారులకు గాని,100 కి డయల్ చేయాలని ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవతెలంగాణ- మహబూబ్ నగర్



రానున్న రెండు రోజులు భారీ ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కోరారు. శనివారం జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు చర్యలపై శనివారం ఆమె అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు జిల్లాలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మట్టి మిద్దెలు ,కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉన్నవారిని గుర్తించి ప్రత్యామ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఇలాంటి ఇండ్లపై మున్సిపల్,గ్రామపంచాయతీ అధికారులకు ముందే తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించా లన్నారు. ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాలు, నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, కుంటలు, వాగులలోకి ఎవరు వెళ్లొద్దన్నారు.పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దని సూచించారు. ఈత కొట్టేందుకు యువత నదులు, ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దోని తెలిపారు. పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు సాధ్యమైన ంతవరకు బయటకు రాకుండా ఉండాలని తెలిపారు. వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ లో 24 గంటలు పని చేసే విధంగా సిబ్బందిని, ఫోన్ నెంబర్ 08542241165 ను ఏర్పాటు జరిగిందన్నారు.

రోడ్లు మొత్తం జలమయం



- మురుగు వాసన వెదజల్లుతున్న వైనం
- తక్షణమే సమస్య పరిష్కరించాలి
- కడియాల మోహన్ డిమాండ్

నవతెలంగాణ
-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో రాత్రి కురిసిన భారీ వర్షం కు నీరు నీళ్లలోకి చేరుతున్నది. రోడ్లు మొత్తం జలమయ్యాయని మురుగునీటి సంపులు నిండి దుర్వాసనవెదజల్లుతుందని తక్షణమే సమస్యలను పరిష్కరిం చాలని డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పోరాట ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన కాలనీలో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవన్నారు. వీధిలైట్లు. డ్రైనేజీ సిస్టం. అంతర్గత రోడ్లు, చెత్త సేకరణ కరువైందన్నారు. వర్షం వచ్చినప్పుడు జలమయం కావడమే కాకుండా ఇండ్లలోకి నీళ్లు వస్తున్నాయన్నారు.రోడ్డు వ్యవస్థ కూడా సరిగ్గా లేదన్నారు రైల్వే బీచ్ కింద వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతుదని తెలిపారు. తక్షణమే ఈ సమస్య పరిష్కరించాలని కోరారు.లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో హోటల్ యాదయ్య మహమూద్ అక్రమ్ సుప్రజ, అరుణ, రాజేశ్వరి, శకుంతల, ఫాతుమ నిజాం, లక్ష్మమ్మ, మంజుల, శివకుమార్, నవిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి



మహబూబ్‌నగర్:ఉన్నత విద్య చదవడానికి వచ్చిన విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరాలని పాలమూరు విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ ఆఫీసర్,ఎంబీఏ విభాగఅధిపతి డాక్టర్ ఎన్ అర్జున్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి డిగ్రీ పీజీ కళాశాలలో చేరిన బీకాం, బీబీఏ విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాసయ్య అధ్యక్షతన వెల్కమ్ పార్టీ నిర్వహిం చారు.కళాశాల అకాడమిక్ డైరెక్టర్ రజినీకాంత్ మాట్లాడుతూవిద్యార్థులు ఒక ప్లాన్ క్రమశిక్షణతో చదువు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొండస్వామి, పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా లక్ష్మణ్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

అఖిల భారత విద్యార్థి సమాఖ్య మహబూబ్ నగర్ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం సురవరం వెంకటరమణ భవన్ లో రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి హాజరయ్యారు.జిల్లా అన్ని మండలలో సంఘం బలోపేతంకి కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వాలు అయినా విద్యా రంగం గురించి కానీ ఆలోచించటం లేదన్నారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల విచ్చల విడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ప్రభుత్వం,చర్యలు తీసుకో వాల న్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతా మన్నారు. అనంతరం నూతన కౌన్సిల్‌ని ఎన్నుకున్నారు.అధ్యక్షుల గా రాజశేఖర్, కార్యదర్శిగా కే.లక్ష్మణ్,జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఉపాధ్యక్షులు గా పవన్,మొత్తం 21 మంది తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు : ఎస్పీ

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- చాణక్య స్కూల్ ఘటనలో కేసు నమోదు
- బయటి వ్యక్తులపై పోలీసుల ప్రత్యేక నిఘా



నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి పట్టణంలో ఈ నెల 23న చాణక్య ఉన్నత పాఠశాలలోని ఓగదిలో నమాజ్ చేసుకున్నారనే విషయంపై వనపర్తి పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. సున్నితమైన ఈ అంశం పై రాద్ధాంతం చేయరాదని, పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తులకు అవకాశం ఇవ్వవద్దనే సదుద్దేశంతో ఇరువర్గాల పెద్దలు పోలీసులకు సహకరించారన్నారు. చిన్న చిన్న సంఘటనలు సాకుగా చూపి వనపర్తి పట్టణంలో అరాచక శక్తులు చెలరేగే ప్రయత్నం చేస్తే చట్టం చూస్తూ ఊరుకోదని అరాచక శక్తులను జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీ సులకు సహకరించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే శక్తుల ఆట కట్టించాలని ఆయన ప్రజలకు సూచించారు.

మహమ్మద్ అబ్జాలుద్దీన్
వనపర్తి జామ మజీద్ సెకరెటరీ

కుల మతాలకు అతీతంగా సోదర భావంతో ఉన్న వనపర్తి పట్టణ ప్రజల మధ్య మత పరమైన వివాదాలకు కుట్రలు చేస్తున్న వారిని గుర్తించాలని ముస్లిం మత పెద్దలుగా తాము పోలీసులను కోరుతున్నాము. ఇలాంటి మతపరమైన అరా చకాలకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించరని ఇతర ప్రాంతాల నుండి అసాంఘిక శక్తులు ఏవైనా పట్టణంలో చొరబడినట్లైతే వారిపై నిఘా పెట్టి గుర్తించి చట్ట పరంగా చర్యలు తీసుకుని శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులను వారు కోరారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి శ్రీ రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి శ్రీ వెంకటేశ్వర రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, ముని నాయక్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగభూషణరావు, ఇన్స్పెక్టర్, అప్పల నాయుడు వనపర్తి పట్టణ 2వ, ఎస్ఐ రామరాజు, అన్ని మతాల కుల పెద్దలు వనపర్తి బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ సీపీఐ జిల్లా అధ్యక్షుడు జిల్లా జామ మజీద్ సెక్రెటరీ అబ్జలుద్దీన్,మైనారిటీ అధ్యక్షులు మునీరుద్దీన్, రహీం,ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు అప్సర్ పత్రికా మీడియా మిత్రులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని వ్యతిరేకిస్తా

వనపర్తి పట్టణ ప్రజలు చాలా విజ్ఞానవంతులు, శాంతికాముకులు మత పరమైన వివాదాల్లో తలదూర్చరని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని వ్యతిరేకిస్తాం.

నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు, వనపర్తి.

ప్రజలను ఇబ్బంది పెట్టే అరాచక శక్తుల ఆటకట్టించాలి

చాణక్య హై స్కూల్ ఘటనను సాకుగా చూపి వనపర్తి పట్టణంలో ప్రజలను ఇబ్బంది పెట్టే అరాచక శక్తుల ఆటకట్టించాలని పోలీసులను కోరుతున్నాను. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎంతటి శక్తులైనా వారి కుట్రలను చేదించాలని ఈ విషయంలో పోలీసులకు తమ సంపూర్ణ సహకారం అందిస్తాం

జబ్బార్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, వనపర్తి

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యాక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పది మందికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షుడు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్‌గౌడ్, నియోజకవర్గ యువజన నాయకులు తులసిరాజు, ఈర్లదిన్నె శ్రీనివాసులు, బాలగౌడ్, ఖాజా, అశోక్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చెరువులోకి చేరిన ముసలి

- పట్టుకొని జూరాల నీటిలో వదిలిన గ్రామస్తులు



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలోని కర్వెన గ్రామ కొత్త చెరువులోకి భారీ ముసలి చేరడంతో గత కొంత కాలంగా గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. శనివారం గ్రామస్తులు, మత్స్య కారుల సహాయంతో చెరువులోని ముసలిని పట్టుకొని ఆత్మకూర్ మండల సమీపంలోని జూరాల నీటిలో వదిలినట్లు గ్రామస్తులు శివరాములు, నరసింహ తదితరులు తెలిపారు.

అభివృద్ధి పేరుతో అంతా శిథిలం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- ప్రభుత్వాస్పత్రి, బాలికల కళాశాల, యూ.ఆర్.ఎస్ పాఠశాల పరిశీలన



ఆస్పత్రి భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో అంతా శిథిలం చేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వఆస్పత్రి, బాలికల కళాశాలను, యూ.ఆర్.ఎస్ పాఠశాలను సందర్శించారు. ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఆయన ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పైకప్పులు శిథిలం కావడంతో రోగులకు మెరుగైన వైద్యం అందించే జిల్లా ఆస్పత్రి ఇలా ఉంటే ప్రజారోగ్యాన్ని ఏవిధంగా కాపాడగలమని అధికారులను ప్రశ్నించారు. సత్వరమే సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారుచేసి తనకు అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పదేళ్ల క్రితం మరుగుదొడ్లు నిర్మించినా అవి నిరుపయోగంగా ఉన్నాయని అధ్యాపకులు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు మాట్లాడుతూ 15 రోజుల్లో కళాశాలలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల కోసం నివేదికలు తయారుచేసి ఇవ్వాలని సూచించారు. యుఆర్ఎస్ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యవంతైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వైద్యం, విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకల మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా మ్మెల్యే మేఘారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వనపర్తి పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే వాకిటి సుడిగాలి పర్యటన



బాధితుడిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకూరు పట్టణంలోని గాంధీచౌక్ సమీపంలోని రామలక్ష్మారెడ్డి కాంప్లెక్స్ ఏర్పాటు చేసిన కేర్ ఫార్మసీని ప్రారంభించారు. అనంతరం దేవరపల్లి గ్రామంలో వల్లభశౌరిస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకీ సేవలో పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలోని కమ్మరి కృష్ణయ్య గృహ ప్రవేశ వేడుకల పాల్గొన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుడు చంద్రన్న మాతృ మూర్తి గౌరమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆత్మకూరు పట్టణానికి చెందిన కాంగ్రె స్ పార్టీ కార్యకర్త జహీర్‌ను పరామర్శించారు. శిథిలావస్థలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరసింహ ఇంటిని పరిశీలించి రాబోయే రోజులో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు రఘు కుమార్తె, అల్లుడిని ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరమేష్, పట్టణ అధ్యక్షుడు నల్లగొండ శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు రహమతుల్లా, జిల్లా నాయకులు మొగిలి గంగాధర్ గౌడ్, అయుబ్ ఖాన్, నియోజకవర్గ యువజన నాయకులు తులసి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్ల బుచ్చన్న, రామలక్ష్మారెడ్డి, సూరంపల్లి గోపాల్ శెట్టి, నవీన్, హరీష్‌గౌడ్, బంగారు శ్రీనివాసులు, మనివర్ధన్‌రెడ్డి, ఈర్లదిన్నె శ్రీనివాసులు, ఆటో పరమేష్, మేదరి శ్రీనివాసులు, టాంకి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ధరల అదుపులో విఫలం: సీపీఐ

నవతెలంగాణ-వనపర్తి

నిత్యావసర సరకుల ధరలను అదుపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.శ్రీరామ్ విమర్శించారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నిత్యావసర సరుకుల ధరలు సామాన్యుడు కొనలేనంతగా పెరిగాయన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించేందుకు సీపీఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ధర్నాకు పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పి.కళావతమ్మ, జే.రమేష్, గోపాలకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఆపొద్దు

నవతెలంగాణ -ఆత్మకూరు

పాఠశాలల్లో విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం ఆపొద్దని ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయలేదని తెలుసుకొని పాఠశాల సందర్శించి ఉపాధ్యాయులను ప్రశ్నించడంతో ఇక్కడ వంటగది లేక వర్షం వల్ల వంట చేయలేదని చెప్పారు. ఈ విషయంపై ఆయన ఎంఈవో భాస్కర్ సింగ్‌కు ఫోన్ చేయగా ఇక ముందు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆగకుండా చూస్తామని తెలిపారన్నారు. అదేవిధంగా పాఠశాలకు ఐదు తరగతులు గాను మూడు గదులు ఉన్నాయి ,అవి కూడా వర్షం వస్తే కురుస్తున్నాయని అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

- 24 గంటల్లో జిల్లాలో భారీ వర్షాలు
- రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి

రానున్న 24 గంటల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి తూఫానుగా మారినందున వనపర్తి జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండాలని, ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు, కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉండేవాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఒకవేళ తెగిపోయినా, కల్వర్టులు ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవరు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి కాపలాగా సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి కుటుంబాలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని అదే విధంగా నదీ పరివాహక ప్రాంత రైతులు పశువులను మేతకు ఇడవొద్దని సూచించారు. ముఖ్యంగా కృష్ణానదీ పరివాహక గ్రామాలు చింతరెడ్డిపల్లి, ఇర్లదిన్నె, నందిమల్ల, కిష్టంపల్లి, మూల మల్ల, జూరాల, గుంటిపల్లి, మోట్లంపల్లి, కత్తేపల్లి, ఆరేపల్లి, రేచింతల, వైశాగాపూర్, రామమ్మపేట, రంగాపూర్, రాంపూర్, జనుంపల్లి, మునగామాన్ దిన్నే, పెంచి కలపాడు, బూర్గిపాడ్, గుమ్మడం, యావర్ల, గడ్డ బస్వాపురం, పెద్దమారు, చిన్నమారు, బెక్కెం, వెల్టూరు, సోలీపూర్, కాలూరు, చెన్నెపాడు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తుఫాను వల్ల ఏదైనా సమస్యలు తలెత్తితే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నెంబర్లు 08545-233525, 08545-220351ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వా ర్, ఎం.నగేష్, ఆర్డీఓ పద్మావతి, జెడ్పీ సీఈవో యాదయ్య, డీఆర్డీవో పీడీ ఉమాదేవి, ఇరిగేషన్ ఈఈ మధుసూదన్ రావు, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, మున్సిపల్ కమిష నర్ పూర్ణచందర్, డీఎల్పీఓ రఘునాథ్, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి: ఎస్పీగిరిధర్

నవతెలంగాణ- వనపర్తి



ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న ఎస్పీ గిరిధర్

రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ జిల్లా పోలీస్ అధికారులను శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. వరద వచ్చే అన్ని ప్రదేశాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తూ ఉండాలన్నారు. ప్రజలు అత్యవసరం ఉంటే తప్పా బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్నా డయల్ 100కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 24 గంటలు అత్యవసర సమయంలో స్పందించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. పోలీసు సిబ్బంది భారీ వర్షాలతో పొంగి ప్రవహించే వాగులు, వంకలను గమనిస్తూ ఉండాలన్నారు. చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వర్షం కురుస్తుండగా రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. చెట్ల కింద, పాడైన పాత, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండకూడదన్నారు. నీటి ప్రవాహం ఉండే రహ దారుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయా లని సూచించారు. ఇతర శాఖల సమన్వ యంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచిం చారు. ఇప్పటికే జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో వరద నీటి ఉధృతితో రాకపోకలకు ఆటం కాలు కలుగుతున్న రహదారుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి గస్తీని ముమ్మరం చేసినట్లు ఎస్పీ తెలిపారు. అత్యవ సరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని సూచిం చారు. విపత్తుల సమయంలో పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని, పో లీసులకు ప్రజలంతా సహకరించాలని ఎస్పీ పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

వనపర్తి జిల్లా సీసీఎస్ ఎస్సై మిస్బుద్దీన్, వనపర్తి స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ జానకి రాములు శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ వారిని ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని సూచించారు. భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజావత్, వనపర్తి డీఎస్పి శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మునినాయక్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల నాయుడు, పదవీపురం విరమణ పొందుతున్న ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థ ఇండ్లల్లో ఉండొద్దు

- తాహసీల్దార్ అబ్రహాం లింకన్

నవతెలంగాణ-మదనాపురం



తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున్న అప్ర మత్తంగా ఉండాలని తాహసీల్దార్ అబ్రహాం లింకన్ మండల ప్రజలకు సూచించారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తుతే అధికారుల దృష్టికి తేవాలన్నారు. శిథిలావస్థ, పాత ఇండ్లలో ఉండరాదని, వాగులు, చెరు వుల వద్దకు వెళ్లరాదని సూచించారు. వర్షాలవల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుందని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏదైన ప్రమాదాలు చోటు చేసుకుంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

తగిన జాగ్రత్తలు పాటించాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీరయ్య యాదవ్

నవతెలంగాణ-వీపనగండ్ల

వర్షాల వల్ల గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని, కరెంటు స్తంభాల వద్ద విద్యుత్ షాక్ వచ్చే ఆకాశముంటుందని పిల్లలను వాటి వద్ద వెళ్లనీయొద్దన్నారు. అలాగే రైతులు పొలాల వద్ద బోర్లు ఆన్‌చేసే టప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాత మట్టిమీదల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు. వాగులు, చెరువులు, కాలువలు పొంగిపొర్లు తుండడంతో చేపల వేటకు వెళ్లరాదన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఏమైనా ఇబ్బందులు కలిగితే రెవెన్యూ, పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణ శివారులోని బాట ఆంజనేయస్వామి ఆలయం వద్ద శ్రావణమాసం చివరి శనివారం పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిర్వాహకులు ఉదయం స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం సింగంపేట గ్రామానికి చెందిన ఏ.నరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. సాయంత్రం స్వామివారికి వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారావు, చిన్న ఆంజనేయులు, మాజీ సర్పంచ్ చిన్న అంజి, బాలయ్య, నరసింహులు గౌడ్ ,కే.రాజు, కే.నారాయణ, అరుణ్ కుమార్, మహేందర్ రెడ్డి, అయుబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే బీరం జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు, చిన్నంబాయి మండలంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, కొప్పునూరు సింగిల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గల్లంతైన వ్యక్తి శవం లభ్యం

నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు మండలం తోమాలపల్లి సమీపంలోని జూరాల ప్రధాన ఎడమ కాలువలో శుక్రవారం సాయంత్రం గల్లంతైన వ్యక్తి శవం లభ్యమైనట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు ఆదోనికి చెందిన సోమశేఖర్ తన మిత్రుడు హైదరాబాద్ మల్కాజ్‌గిరికి చెందిన అంకిత్‌కుమార్ (35)తో కలిసి హైదరాబాదు నుంచి మోటార్ సైకిల్‌పై ఆదోనికి వెళ్తూ జాతీయ రహదారి వద్ద తోమాలపల్లి వద్ద కాలు, ముఖం కడుకోడానికి జూరాల కాలువలోకి దిగడంతో అంకిత్ కుమార్ ప్రమాదవశాత్తు కాలువలో పడడంతో నీటి ఉధృతికి గల్లంతయ్యాడు. శనివారం శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి సమీపంలో కాలువలో కొట్టుకుపోతున్న శవాన్ని గుర్తించి బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కులగణన చేశాకే ఎన్నికలు నిర్వహించాలి

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో కులగణన చేపట్టాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్‌యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఒకే వర్గానికి మేలు జరిగిందని వాదన ఉందన్నారు. ఎక్కువ శాతం ఉన్న వారికి తక్కువ సీట్లు వస్తున్నాయన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాల్లో 10 సీట్లు ఏకంగా అగ్రవర్ణాలకే చెందాయని, రెండు రిజర్వు ఎస్సీలకు ఉన్నాయని మిగతా కులాలు, వర్గాలకు నిరాశే ఎదురయిందన్నారు. కనుక జిల్లా పరిషత్ నుండి ఎంపీపీ, జెడ్పీటీసి, మున్సిపల్ ఛైర్మన్లు అధిక శాతం ఉన్న వారికి రావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఎడతెరిపిలేని వర్షం

- పాక్షికంగా దెబ్బతిన్న పాత ఇండ్లు
- పంట పొలాల్లోకి చేరుతున్న నీరు



కూలిన ఇంటివద్ద బాధితురాలు

నవతెలంగాణ-పెబ్బేరు

రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలో మూడు ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. మండలంలో 50.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. మండలంలోని అయ్య వారి పల్లె గ్రామానికి చెందిన భగవంతు, పెంచికలపాడు గ్రామానికి చెందిన తెలుగు కృష్ణయ్య, భూనాది పురం గ్రామానికి చెందిన దేవేంద్రమ్మ ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విద్యుత్ వైర్లపై చెట్ల కొమ్మలు విరిగి పడడంతో వాటిని తొలగించేందుకు విద్యుత్ అధికారులు తీవ్రంగా శ్రమించారు. వర్షం వల్ల చాలా గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బంగాళా ఖా తంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిస్తే మండలంలోని వాగులు వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన రెవెన్యూ, పోలీసు అధికారలు ప్రజలకు సూచిస్తున్నారు.

వాహనదారులు అటుగా వెళ్లొద్దు

శ్రీరంగాపురం మండలం శేరిపల్లి, వెంకటాపు రం గ్రామాల శివార్ల దగ్గర పెబ్బేర్ కొల్లాపూర్ రహ దారిపై వంతెనలు తెగిపోయే ప్రమాదం ఉదని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని గిర్దావర్ రాఘవేంద్రరావు హెచ్చరించారు. పెబ్బేరు, కొల్లాపూర్ రహదారిలో బ్రిడ్జీలు నిర్మాణంలో ఉన్నాయని అక్కడ తాత్కాలికంగా వేసిన రోడ్డు తెగి పోయే ప్రమాదం ఉన్నందన ద్విచక్రవాహనదారులు, ఇతర వాహనదారులు అటుగా వెళ్లరాదని సూచించారు.

ఊక చెట్టు వాగు ఉధృతం

మదనాపురం: మండలం లోని దంతనూర్ గ్రామం నుంచి శంకరమ్మపేట సరళసాగర్ వైపుకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న ఊకచెట్టు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం ఎక్కువ కా వడం వల్ల ప్రయాణికు లు, వాహనదారులు నిలిచిపో యాయి. ఎడతెరిపిలేని వర్షాలకు కానాయపల్లె శంకర సముద్రం నిండు కుండలా మారినట్లు ఏఈ రనీల్‌రెడ్డి తెలిపారు. ఏ సమయంలోనైనా గేట్లు తెరిచే ఏర్పాట్లు ఉన్నాయన్నారు. అలా అయితే రహదా రులపై నీటి ఉధృతి పెరుగుతుందని వాహ నదారులు అప్రమత్తంగా ఉండాల న్నారు. అలాగే మదనాపురం నుంచి కొత్తపల్లి వైపుగా వెళ్ళే దారిలో ఉన్న బ్రిడ్జి వద్ద కూడా నీటి ప్రవాహ పెరిగే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

ఇంటి పైకప్పు కూలి వ్యక్తి మృతి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

పెబ్బేరు: శ్రీరంగాపురం మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన వడ్డే చంద్రయ్య శుక్రవారం రాత్రి తన పాత మట్టి ఇంటిలో నిద్రిస్తుండగా ఇంటిపైకప్పు కూలి అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం మండల నాయకులు ఎమ్మె ల్యే తూడి మేఘారెడ్డి తెలపగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి మార్చురీలో చంద్రయ్య మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుమారుడు వడ్డే రాముడుకి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



దంతనూర్ సరళసాగర్ రహదారిపై పారుతున్న ఊకచెట్టు వాగు నీరు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-అచ్చంపేట

మండల పరిధిలోని పుల్జాల కేఎల్ఐ కాల్వ నుండి లిఫ్ట్ ద్వారా గిరాయి కుంటకు నీటిని తరలించ డానికి పులిజాల గ్రామంలో కేఎల్ఐ కాల్వ వద్ద శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన చేశారు. రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు . ఆయకట్టు ద్వారా 100 ఎకరాలకు సాగునీరు అందడం జరుగుతుందని. నల్ల మల్ల ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యంగా రైతు సంక్షే మమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం కొనసాగుతుం దన్నారు. కార్యక్రమంలో ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీరం మాధవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం, సీనియ ర్ నాయకులు కృష్ణారెడ్డి, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

'అంగన్వాడీ టీచర్‌ను నియమించండి'

నవతెలంగాణ-బల్మూరు

మండల పరిధిలోని నరసాయపల్లి గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా అంగన్వాడీ టీచర్ లేక పిల్లలకు చదువు, ఆటపాట నేర్పే నాథుడే లేడు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని అనేకసార్లు సీడీపీఓలకు నర్సాయిపల్లి నుండి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నా రు. ఇప్పటికైనా అంగన్వాడీ టీచర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

3 నుంచి నూతన, రెన్యువల్‌కు స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-కందనూలు

జిల్లాలోని దివ్యాంగులు నూతన, రెన్యువల్ సదరం సర్టిఫికెట్‌లు పొందుట కొరకు ఈనెల 3 నుంచి మీసేవలో స్లాట్ బుక్ చేసుకొనవలెను. స్లాట్ బుక్ అయినవారు స్లాట్ రసీదు పొందాలి. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సదరం క్యాంపుకు వచ్చి స్లాట్ బుక్ కానివారు మళ్ళీ మళ్ళీ మీసేవకు వెళ్లే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్లాట్ బుక్ కాని వారికి వెయిటింగ్ లిస్టు (స్లాట్ రిజర్వు) అవకాశం కల్పించింది. వెయిటింగ్ స్లాట్ పొందిన వారు మళ్ళీ మీ సేవకు వెళ్లాల్సిన పనిలేదు. వారికి తర్వాతి నెలలలో స్లాట్ బుక్ అయ్యి మీరు మీ సేవ నందు ఎంట్రీ చేయించిన ఫోన్ నంబరుకు స్లాట్ బుక్ అయిన వెంబడే మీరు క్యాంపుకు హాజరు కావాల్సిన తేది, స్థలం, సమయం వివరాలు వస్తాయి. అట్టి స్లాట్ బుకింగ్ తేది ప్రకారం సదరం క్యాంపుకు హాజరు కాగలరు.

'బస్సులలో రూ.10 నాణెంను తీసుకోవాలి'

నవతెలంగాణ-అచ్చంపేట

ఆర్టీసీ బస్సులలో ప్రయాణికుల నుంచి పది రూపాయల నాణెం బిల్లలు తీసుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం కండక్టర్లను, డ్రైవర్లను ఆదేశించింది. ప్రయాణం చేస్తున్న సందర్భంలో చార్జీ డబ్బులు కోసం పది రూపాయల నాణెంను ఇస్తే తీసుకోవడం లేదని పలువురు ప్రయాణికులు ఆర్టీసీ సంస్థకు ఫిర్యాదు చేశారు. దీనిని పరిగణలోకి తీసుకున్న ఆర్టీసీ యాజమాన్యం రూ.10 నాణెంను ప్రయాణికుల నుంచి తీసుకోవాలని అన్ని డిపో మేనేజర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో జిల్లాలోని కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ఆర్టీసీ డిపోలలో ప్రయాణించే ప్రయాణికులకు ఊరట లభించనుంది. అచ్చంపేట ఆర్టీసీ డిపో పరిధిలో రూ.10 నాణెంను తీసుకుంటున్నామని, ఏ బస్సులోనైనా కండక్టరు తీసుకోకపోతే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226291 తనకు ఫిర్యాదు చేయాని డిపో మేనేజర్ పి.ఎండి ప్రసాద్ నవతెలంగాణతో తెలిపారు.

కాలువకు యువకుల శ్రమదానం

నవతెలంగాణ-బల్మూరు


మండల కేంద్రంలోని ఊర చెరువు కాలువకు గ్రామ యువకులు, ప్రజలు మరమ్మతుకు శనివారం శ్రమదానం చేశారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చెరువులోకి చేరే నీటిని వృధాగా పోనీయకుండా కట్టలు కట్టి నీటిని చెరువులోకి చేరేలా చేశారు. గ్రామం గుండా వర్షపు నీటికి ప్రధాన కాలువ మరమ్మతుకు అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లగా ఈ కాలువ మరమ్మత్తుకు నోచుకోకుండా ఇలాగే ఉందని తద్వారా వర్షపు నీరు వచ్చినప్పు డు కాలువ తెగి నీరు వృధాగా పోతుందని గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి ఈ చెరువు కాలువకు శాశ్వత మరమ్మతులు చేసి వర్షపు నీటి వృధాను ఆపి చెరువులోకి చేరేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు యువకులు కోరుతున్నారు.

'పత్తి పంటల రైతులు అప్రమత్తంగా ఉండాలి'

నవతెలంగాణ-బల్మూరు

ప్రస్తుతం జిల్లాలో పత్తి పంట కాయలు ఏర్పడే దశలో (85 నుంచి 90 రోజులు) ఉంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తర్వాత మధ్యలో ఉష్ణోగ్రతలు పెరగడం, గాలిలో తేమ శాతం అధికంగా ఉండడం వలన రసం పీల్చే పురుగులైన పేనుబంక, పిండినల్లి, పచ్చ దోమ, ప్రత్యేకంగా తామర పురుగులు వాటి వల్ల వ్యాపించే తలమాడు తెగులు ఉధృతి అధికంగా ఉంది. దీని వల్ల ఆకులు పసుపుపచ్చగా మారి కప్పులా ముడుచుకుపోవడం తర్వాత ఎర్రగా మారడం లాంటివి గమనించవచ్చు. దీని నివారణకు ఎసిటమిప్రిడ్ 50 గ్రా. ఎకరం లేదా ఫ్లోనికమిడ్ 80 గ్రా. లేదా ఫిప్రోనిల్‌ఇ కలిపి మిడా క్లోప్రిడ్ (పోలీస్) 50 గ్రా ఎకరంతో మార్చి మార్చి ఉధృతిని బట్టి పిచికారి చేయాలి. అదేవిధంగా వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉండడం వల్ల కాయ కుళ్ళు అనేది రైతు పొలాల్లో గమనించడం జరిగింది. కావున రైతులంతా వెంటనే పొలాల్లో తేమ ఎక్కువగా ఉండటం గమనిస్తే కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రా., అజాక్సీస్ట్రోబిన్తై కలిపి ఫైన్ కొనజోల్ (అమిస్టార్) 200 మి.లీ ఎకరంతో రెండుసార్లు వారం రోజుల వ్యవధిలో పిచికారి చేయాలని రైతులకు ఆయన సూచించారు.

ఉద్యోగుల పదవి విరమణలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదవి విరమణ పొందిన వెంకటేశ్వర్లు ప్రాథమిక పాఠశాల చదువు చెప్పిన గురువు పదవి విరమణకు హాజరు కావడం నాకు చాలా గర్వకారణమని హైదరాబాద్ తూర్పు విభాగం డీసీపీ ఐపీఎస్ బాలస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలకపల్లి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ప్రాథమిక స్థాయిలో బోధించిన పునాదులతో తాను ఐపీఎస్ స్థాయికి ఎదిగానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మైనుద్దీన్, రాఘవేందర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పూర్ణ, చంద్రకళ పాల్గొన్నారు.

బల్మూరు : మండలంలోని శ్రీ ఉమా మహేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొండనాగుల ప్రిన్సిపల్ సీహెచ్.రామచంద్రం పదవి విరమణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జెడి యాదగిరి, ఆర్జెడి రాజేంద్ర సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్‌కుమార్, బాల భాస్కర్, ప్రిన్సిపాల్ సిటీ కాలేజీ, వివిధ కళాశాల ప్రిన్సిపాల్‌లు, కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : జటప్రోల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తల్లోజు శ్రీనివాస్ తమ ఉపాధ్యాయ పదవి కాలం ముగియడంతో శనివారం పదవి విరమణ ఆత్మీయ సమ్మేళనాని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల కేంద్రంలో శనివారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమామహేశ్వరి రాజేష్, మాజీ జడ్పీ టీసీ చిట్టెమ్మ సురేందర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతుల వెంకటేశులు, జటప్రోల్ మాజీ సర్పంచ్ ఎస్.కె.కాజా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుమన్ గౌడ్ పాల్గొన్నారు.

2న డీఎంహెచ్‌ఓ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-వంగూరు

వంగూరు ప్రభుత్వ ఆస్పత్రులలో సరైన వైద్యం అందక, మందులు అందుబాటులో లేక ప్రజలంతా ప్రైవేట్ దవఖానాలకు క్యూ కడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం బీపీ షుగర్ బ్లడ్ టెస్టులు కూడా చేయడం లేదన్నారు. విష జ్వరాలతో బాధపడుతున్న పేషెంట్లు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్తే టెస్టుల పేరుతో డబ్బులు వసూలు చేస్తూ సామాన్య ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారన్నారు. మండల కేంద్రంలో ఉన్న ఆస్పత్రులలో టెస్టులు చేసి తగిన మందులు ఇవ్వాలని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్ థియేటర్‌ను ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేసే విధంగా ప్రభుత్వం కృషిచేసి మెరుగైన వైద్యం అందజేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2న డీఎంహెచ్‌ఓ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అంధకారం

- వీధి దీపాలు లేక చీకటిగా మారిన వైనం



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో అంధకారం ఏర్పాడిందని ప్రజలు వాపోయారు. మండలంలోని గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ దీపాలు లేక వానాకాలంలో ప్రజలు అవసరాలరీత్యా రోడ్ల మీదికి రావాలంటే భయపడుతున్నారు. చీకట్లో పాములు, తేళ్లు రోడ్లమీదకొస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాలకు రాకుండా సమస్యలు తెలుసుకోకుండా అప్పుడప్పుడు వంతుగా వచ్చిపోతున్నారని ప్రజలు తెలిపారు. అదేవిధంగా రాత్రివేళ తిరగాలంటే ప్రజలు సెల్‌ఫోన్‌లు, టార్చ్ లైట్లతో రోడ్డు మీదికి వస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక అధికారులను పనిలో పెట్టి గ్రామాలను సందర్శించాలని, గ్రామాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రెండ్రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్



నవతెలంగాణ-కందనూలు

రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశలు ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి తూఫానుగా మారినందున జిల్లాలో రానున్న 48గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ రెవిన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందస్తుగా వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు స్థానికంగా ఉండాలని ఎలాంటి ప్రాణ. ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉందనే అంచనా ఉన్న వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఒకవేళ తెగిపోయిన, కల్వర్టులు ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవరు వెళ్లకుండా బారికెడ్ ఏర్పాటు చేసి సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న మట్టి ఇళ్లను గుర్తించి కుటుంబాలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయడం లేదా బయటికి వెళ్లడం మానుకోవాలని కలెక్టర్ సూచించారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, అదేవిధంగా పశువులను మేతకు, చెరువులు , నదుల వద్దని ఉండొద్దని ప్రజలను కోరారు. ముఖ్యంగా కృష్ణనది పరివాహక సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తుఫాను వల్ల ఏదైనా సమస్యలు వస్తే కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని కోరారు. తూఫాన్ కంట్రోల్ రూమ్ నెం.08545- 230 201 తోపాటు ఆయా మండలాల తహసీల్దార్లకు ఫోన్లు చేయాలన్నారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితులను అంచనాలు వేస్తూ ప్రజల ఆస్తి, ప్రాణాలను కాపాడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం, ఆయా శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.రాజేష్ బాబు



నవతెలంగాణ-కందనూలు

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి విచారణ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు సూచించారు. శనివారం జిల్లా కోర్టు హాల్లో జిల్లాలో పెండింగ్ క్రిమినల్ కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులు, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కేసులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. తక్కువ సమయంతో కూడిన డేట్‌లు ఇచ్చి కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. హై కోర్టులో బెంచీ మీద రోజూ 30 కేసులను పరిష్కరిస్తానని, తన దగ్గరకు వచ్చిన కేసులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానన్నారు. విచారణ అధికారులు కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విచారణ అధికారులు విధిగా హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారుల ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ సబిత, ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ పి.మౌనిక, మొదటి జూనియర్ జడ్జ్ కే.మమతారెడ్డి, రెండవ జూనియర్ జడ్జ్ కుమారి శ్రీనిధి, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎక్సైజ్ పోలీస్ శాఖల సీఐలు, ఎస్సైలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

జైలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ సబితా సూచించారు. జిల్లా కేంద్రంలోని సబ్ జైలును రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైలు సూపరింటెండెంట్ నాగరాజు, సంస్థ సిబ్బంది దేవికా, రాజు, బాలరాజు, నాగరాజు పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రాధాన్యతలను ధైర్యంగా చెప్పాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి



బిజినేపల్లి : దేశంలోని ప్రజల జీవన విధానంలో ముఖ్య పాత్రను పోషిస్తున్న రాజ్యాంగ ప్రాధాన్యతలను విద్యార్థి దశ నుంచే అవగాహన చేసుకొని ధైర్యంగా చెప్పాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, జిల్లా న్యాయమూర్తి జి.సబితలు అన్నారు. మండలంలోని పాలెంలోని ప్రభుత్వ శ్రీ వెంకటేశ్వర ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయం , చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగశేఖర్ రెడ్డి, న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, శ్యాంప్రసాద్ రావు, కేశవ్ రెడ్డి, రాజు, కళాశాల ప్రిన్సిపాల్ రాములు, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ గౌడ్, కాలేజీ లీగల్ సెల్ అడ్వైజర్ పూర్ణిమ, ఆమర్ నారాయణ చౌదరి, సందు యాదగిరి ఉన్నారు.

'బీఆర్ఎస్ నాయకులు తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు'



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయ కులు తమ తప్పులను కప్పిపుచ్చుకు నేందుకు ఇతరులపై నెపం మోపుతున్నారని సింగల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ మండిపడ్డారు. శనివారం పట్టణంలోని ఆయన స్వగృహంలో కాంగ్రెస్ యువజన విభాగం నాయకులు సంతు యాదవ్‌తో కలిసి మీడి యాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కృష్ణారెడ్డి ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలకు ఉచితంగా స్థలం కేటాయించారని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారన్నారు. వ్యవసాయ భూమిదానం చేయడం మంచిదే కానీ, అందులో ఉన్న లక్ష బాటను ఎందుకు కబ్జా చేశారని ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో అందినకాడికి దండుకున్నారని ఆరోపించారు. అధికారం ఉందనే అహంకారంతో పట్టణంలోని మహబూబ్‌నగర్ చౌరస్తాలో ప్రధాన రహదారిపై ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఈ విషయంపై వెంటనే స్పందించాలన్నారు. నేను నయీం మనిషినంటూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, ఈ విషయంలో నేను దేనికైనా సిద్ధమేనన్నారు. నయీంతో నాకు ఎలాంటి సంబంధం లేదని భగవద్గీత మీద ప్రమాణం చేస్తానని, మీ మాజీ ఎమ్మెల్యేతో మీరు భగవద్గీత మీద ప్రమాణ స్వీకారం చేయిస్తారా అంటూ ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే నయీంతో కలిసి చేసిన ప్లాన్‌లు బయట పెట్టాలని కోరారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించింది మీరేనన్నారు. గతంలో గిరిజన నాయకుడి హత్య, మరో బీసీ నాయకుడి ఆత్మహత్య ఎవరి వల్ల జరిగిందని ప్రశ్నించారు. నేను 2004 నుంచి రాజకీయ క్షేత్రంలో ఉన్నానని అంచలంచెలుగా ఎదుగుతూ వచ్చానని గుర్తు చేశారు.

ఎంపీటీసీగా, మా తల్లి జడ్పీటీసీగా, గ్రామ సర్పంచిగా ప్రజలకు నిస్వార్థంగా ఎంతో సేవ చేస్తూ వస్తున్నారని, నా ఎదుగుదల చూసి తట్టుకోలేక అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వ్యవసాయ మార్కె ట్‌లో కందులు, వడ్లు కొనుగోలు కేంద్రాలలో జరిగిన అవినీతి అక్రమాలు రైతులందరికీ తెలుసున్నారు. ఒకరిపై విమర్శలు చేసే ముందు ఒకసారి వెనక్కి చూసుకోవాలన్నారు.

ఘనంగా భ్రమరాంబకు బండ్లు తిరుగుట



నవతెలంగాణ-ఊరుకొండ

అతి పురాతన కాలంలో మండల కేంద్రంలో ప్రతిష్ఠింపబడిన శ్రీ భ్రమరాంబ దేవి ఆలయం వద్ద బండి తిరుగుట(శకటోత్సవం) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో శ్రీ భ్రమరాంబ దేవి ఆలయానికి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఎద్దుల బండ్లను, ట్రాక్టర్లను, వివిధ రకాల వాహనాలను అలంకరించుకొని డప్పులు, బ్యాండ్ మేళాల మధ్య గ్రామంలోని పురవీధులగూండా, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. దీంతో మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువకులు, చిన్నారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

డీజేల లొల్లితో భక్తుల ఇబ్బందులు..

మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శకతోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన డీజే లొల్లి.. బండ్లు తిరుగుటలో ఏర్పాటు చేసిన మరో డీజే లొల్లి భక్తులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. డీజేలను అరికట్టాల్సిన సంబంధిత శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లే డీజే లొల్లి ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. ఆలయంలో భజనలు, బతుకమ్మలు వేస్తూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాల్సిన బండ్ల తిరుగుట ఉత్సవాలు డీజేల లొల్లి కారణంగా ప్రజలు ఇబ్బందులకు గురికావల్సి వచ్చిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు ఎస్ఐ వీరబాబు కలగజేసుకొని డీజెలను ఆలయ ప్రాంగణం నుండి బయటకు పంపడంతో డీజేల లొల్లి సద్దు మణిగింది. బండ్లు తిరుగుచుండగా సాంప్రదాయకబద్ధంగా వస్తున్న డప్పులను సైతం పోలీసులు నిరాకరించడంతో గ్రామస్తులు నిరాశకు గురయ్యారు. దీంతో భ్రమరాంబ మాత ఆలయంలో శకతోత్సవం ప్రశాంతంగా ముగిసింది.

ఏకధాటిగా కురుస్తున్న వర్షం

- నీట మునిగిన వరి పంటలు

నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండల కేంద్రంలో వర్షం దంచి కొట్టింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం వరకు ఆకాశానికిచిల్లు పడిందా అన్నట్లుగా భారీ వర్షం కురుస్తుంది. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షానికి పలు కాలనీల రోడ్లన్నీ జల మాయమయ్యాయి. గ్రామ సమీపంలో ఉన్న అంబ చెరువు, కుమ్మరి కుంట చెరువుతో పాటు వివి ధ గ్రామాలలో ఉన్న చెరువులు నిండి అలుగు పరా యి. గుమ్మకొండ, మారేపల్లిలో దాదాపుగా 50 ఎకరాలపైగా వరి పంట నీట మునిగింది. ప్రభుత్వం ఆదుకోవాలనిరైతులు కోరుతున్నారు .

బల్మూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ప్రజలు ఎవరు బయటకి వెళ్లకపోవడం కల్పించింది. వర్షాల కారణంగా మండలంలోని ఆయా గ్రామాలలో అంతర్గత దారుల గుండా బురదమయంగా మారాయని ప్రజలు వాపోయారు.

కందనూలు : జిల్లా కేంద్రంలోని 17వ వార్డు బీసీ కాలనీలో రోడ్లు వర్షపు నీటితో నడవలేని పరిస్థితి ఏర్పడింది. కాలనీ మొత్తం చెరువును తలపిస్తుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు బీసీ కాలనీలో రోడ్లు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే, అధికారులు మా కాలనీ ఒకసారి సందర్శించి, మా బాధలు చూడాలని విజ్ఞప్తి చేశారు.

బిజినేపల్లి : ఎడతెరిపిలేని వర్షం కారణంగా వడ్డేమాన్ గ్రామానికి చెందిన కుందేటి ఆశమ్మ ఇల్లు శనివారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న శెట్టి రాజేష్, విష్ణువర్ధన్ రెడ్డి వారి ఇల్లును పరిశీలించి వారికి ఆర్థికసాయం అందజేశారు. ఆమెకు భర్త లేడు మనవడు ఉన్నాడు.ఈ వర్షం కారణంగా ఉన్న ఇల్లు కూలిపోవడంతో దిక్కు తోచని స్థితిలో కుటుంబ పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని మండల ఎమ్మార్వో జై శ్రీరాములుకు కుటుంబ పరిస్థితిని ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మార్వో తెలిపారు. మండలంలో ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షానికి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నాగ శేఖర్ రెడ్డి తెలిపారు. నిరంతరం కురుస్తున్న వర్షానికి ప్రమాదాలు జరిగితే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు.

పెద్దకొత్తపల్లి : వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వెన్నచర్లలోని మద్దని వెంకటయ్య మట్టి ఇల్లు, అలాగే సాతాపూర్‌లోని ఎండి.షఫీ మట్టి ఇల్లు కూలిపోయాయని బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా సభ్యులైన ముచ్చబోతు శంకర్, ఇరగదిండ్ల మల్లేష్ మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడుకు తెలుపగా ఆయన స్పందించి వారికి తగిన న్యాయం చేస్తామని తెలిపినట్లు వారు తెలిపారు. బాధితుల ఇండ్లను ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఆదేశాల మేరకు మాజీ ఎంపీటీసీ రవికుమార్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బాలస్వామి, నిద్రపోతు శంకర్, మల్లేష్ పరిశీలించారు. వారికి ప్రభుత్వ పరంగా న్యాయం చేయడానికి కృషి చేస్తానని ఎంపీపీ తెలిపారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మరాఠీ మద్దిలేటి తన ఇంటి ముందు వర్షపు నీరు ఆగడం వలన ఇబ్బందులు కలుగుతున్నాయని కమిషనర్‌కి ఫోన్‌చేసి తెలిపారు. స్పందించిన కమిషనర్ శ్రీనివాసన్, కాంగ్రెస్ నాయకులు ఖాదర్ పాషా వర్షాన్ని కూడా లెక్క చేయకుండా మద్దిలేటి ఇంటికి వెళ్లి వర్షపు నీరు ఆగిన స్థలాన్ని స్వయంగా పరిశీలించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చేస్తామన్నారు.



తిమ్మాజిపేట..

భూసేకరణ పనులను పూర్తి చేయాలి

• కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

భూసేకరణ కార్యాలయ అధికారులు,నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హల్ లో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులపై ఆయా శాఖల అధికారులతో ఆమె సమీక్ష జరిపారు.రాజీవ్ ఎత్తిపోతల పథకం 1 కింద 82.35 ఎకరాల భూసేకరణకు సంబంధించిన నష్టపరిహారం డబ్బులు రైతులకు అందాయని అడిగి తెలుసుకున్నారు. మిగతా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను వేగిరం చేయాలన్నారు. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పరిధిలోని 83.84 ఎకరాల భూసేకరణ గాను 49.80 ఎకరాల భూసేకరణ ను వారం పది రోజులలో పూర్తిచేసే విధంగా అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే బుధవారం మళ్ళీ భూ సేకరణ అంశంపై సమావేశం నిర్వహించాలన్నారు. ఆ సమావేశానికి భూ సేకరణ కార్యాలయ అధికా రులు, నీటి పారుదల శాఖ అధికారులు భూ సేకరణకు సంబంధించిన సమగ్ర వివరాలు, పూర్తిస్థాయి ఫైల్స్ తో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ , ఆర్డీవో మధుమోహన్,మహబూబ్‌నగర్ నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి,ఎస్.ఈ. చక్రధరం,నారాయణపేట, మక్తల్ ఈ ఈ సంజీవప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలన



నవతెలంగాణ- నారాయణపేట

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శనివారం నారాయణపేట నియోజకవర్గంలోని నారాయణపేట, కోయిల కొండ మండలాల్లో ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణిక రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా పంట పొలాలను ఎమ్మెల్యే పరిశీలించారు.నారాయణపేట మండల పరిధిలోని అమ్మిరెడ్డిపల్లి గ్రామ శివారులోని యతన్ కుంటకు గండి పడటంతో పాటు కాల్వ పూడిక పోవడంతో పంటపొలాల్లోకి నీరు చేరిన విషయం తెలుసుకొని అక్కడే ఉన్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వివరాలు తెలుసుకొన్నారు. రైతుల పంటపొలాలను పరిశీలించారు. యుద్ధప్రతిపదికన కుంటకు పడిన గండిని పూడ్చివేయాలన్నారు. అదేవిధంగా పూర్తి స్థాయిలో శాశ్వత మారమ్మత్తు పనులు చేపట్టాలని అక్కడే ఫోన్ ద్వారా నీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.అదేవిధంగా కోటకొండ,నెమ్మిలపల్లి, గ్రామాల చెరువులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షా లకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. పాడు బడిన ఇండ్ల మధ్యన, మట్టిమిద్దెలు ఉన్న ఇంట్లో నివసిస్తున్న వారిని గుర్తించి వెంటనే ఖాళీ చేయించాలన్నారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ప్రమాద బారిన పడకుండా,వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ అవసరమైన వారికి సహాయక చర్యలు అందించడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్, రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఫోన్ లో ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు శివారెడ్డి, రాజిరెడ్డి, వెంకు గౌడ్, అఖి లేశ్వర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన



నవతెలంగాణ - నారాయణపేట

మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులోని వీసీ హాల్లో నషాముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో కన్వర్జేషన్ మీటింగ్ విత్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌తో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా వారికి అవగాహన కల్పించాలన్నారు. గంజాయి డ్రగ్స్ వాడటం వల్ల వచ్చే అనర్థాలను గురించి వారికి వివరించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలోని జూనియర్ కళాశాలలు, పాఠశాలలను సమన్వయ పరచుకొని అవగాహన కల్పించాలన్నారు. విద్యా కేంద్రాలకు 500 మీటర్ల దూరంలో మత్తు పానీయాలు, గుట్కా, సిగరెట్ లాంటివి విక్రయించకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో డ్రగ్స్ అమ్మకుండా డీఎంహెచ్‌ఓ తగుచర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేలా అధికారులు కృషి చేయాలన్నారు. కోస్గి, మద్దూరు లో గంజాయి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీలు లింగయ్య , మహేష్, డీఈఓ అబ్దుల్ ఘని, జిల్లా వైద్యానికి శాఖ అధికారి కే. సౌభాగ్య లక్ష్మి, డిడబ్ల్యుఓ జయ భాయి, ఆర్డీఓ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజ పౌర హక్కులపై అవగాహన

• ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు

నవ తెలంగాణ - నారాయణపేట



ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగు తుందని, నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేదని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్నికుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్ని కులాలకు చెందిన వారిని వారితో సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టం 1989 ఈ చట్టం యొక్క విశిష్టత , వినియోగించే విదానాల గురించి, పిఓఏ,(పోక్సో చట్టం), పిసిఆర్ (పౌర హక్కుల రక్షణ చట్టం) చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించారు.వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కులదినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులంపేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ

నవతెలంగాణ - మాగనూర్



మాగనూర్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. .పాఠశాలలోని సమస్యలను గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. సమస్యలు ఉంటే మాదృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలోని వర్షం కారణంగా ఏర్పడిన బురద గుంతలను వెంటనే పరిష్కరించాలని మండల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసుల బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి

• నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవ తెలంగాణ - నారాయణపేట

ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం త్వరగా అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసులను పోలీసు అధికారులు సీరియస్ గా తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి బాధితులకు నష్టపరిహారం అందించడంలోఎందుకు ఆలస్యం జరుగుతుందని సి సెక్షన్ సిబ్బందిని కలెక్టర్ ప్రశ్నించారు. గత ఆరు నెలలుగా బడ్జెట్ రాలేదని సి సెక్షన్ అధికారి కలెక్టర్ కు తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే రెండు వారాలకోసారి నష్టపరిహారం చెల్లించాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ మూడు నెలలకోసారి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలన్నారు. కాగా అంతకుముందు సమావేశంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలోని పోలీస్ స్టేషన్ల వారీగా నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల గురించి తెలిపారు. 2023, 2024 సంవత్సరాలలో నమోదైన 25 కేసుల వివరాలను వెల్లడించారు. కేసులు ఎక్కువగా భూ వివాదాల కారణాలతోనే నమోదు అవుతున్నాయని ఎస్పీ చెప్పారు. ఎస్సీ ఎస్టీ కేసులను డీఎస్పీ ఎన్. లింగయ్య విచారిస్తున్నారని తెలిపారు. నమోదైన కేసులలో చాలా కేసులు మక్తల్ పరిధిలోనే ఉన్నాయన్నారు. తమ పోలీసు శాఖ పరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత 3 నెలల నుంచి 8 గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులలో నష్టపరిహారం రెండు విడతలుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో దళిత సంఘం నాయకుడు ఆశప్ప మాట్లాడుతూ 1994 లో జిల్లా కేంద్రం సమీపంలోని ఎర్రగుట్ట వద్ద దళితులకు ఇచ్చిన భూమి పట్టాలలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్ ను కోరారు. నారాయణపేట, ఊట్కూర్ తహసిల్దార్లు, నారాయణపేట మున్సిపల్ కమిషనర్ వస్తే ఆ స్థలాన్ని తాము చూపిస్తామని ఆశప్ప చెప్పారు. గ్రామాలలో జరుగుతున్న చిన్నచిన్న ఘర్షణల కారణంగానే కేసులు నమోదు అవుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా



రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీవో మధుమోహన్, డీఎస్పీ లు నల్లపు లింగయ్య, మహేష్, షెడ్యూల్ కులాలు తెగల అభివృద్ధి అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి, డిడబ్ల్యుఓ జయ బాయి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ సునీత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

• ఎస్పీ యోగేష్ గౌతమ్

నవతెలంగాణ - నారాయణపేట



గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి వేడుకలను ప్రజలు శాంతియుతంగా జరుపుకునే విధంగా చూడాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళిక ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్ పర్మిషన్ తప్పనిసరి అని వీలైతే వారికి అవగాహన కల్పించి చేయించాలని, దరఖాస్తు అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేయాలని సూచించారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ తమ గ్రామాలలో పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నూతన సీసీ కెమెరాలతో పాటు ఇంతకుముందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలని తెలిపారు. గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా మండల పరిధిలో శాంతి సమావేశాలు నిర్వహించాలని, గణేష్ విగ్రహాల ప్రతిష్ఠాపన విషయంలో నిర్వాహకులతో సిఐ లు, ఎస్ఐ లు ముందస్తు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి గణేష్ వేడుకల్లో ఎక్కడ శాంతి భద్రతల సమస్య రానివ్వ వద్దని ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.జిల్లాలో ఎలాంటి అవాంఛనీ య సంఘటనలు జరగకుండా, పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని సూచించారు. పాత నేరస్తులపై పూర్తినిగా ఏర్పాటు చేయాలని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఉత్సవాలు అయిపోయే వరకు పోలీస్ అధికారులు, సిబంధికి ఎలాంటి సెలవులు ఇవ్వరాదని సూచించారు. కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.లింగయ్య, సిఐలు శివశంకర్, రామ్ లాల్, ద్రసు నాయక్ చంద్రశేఖర్ ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బైరంకొండ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ విజ్ఞాన సదస్సును పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. నాగేశ్వరి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరియు డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా, ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రజలకు వివిధ రకాలైనటువంటి విశ్వకర్మ యోజన కిసాన్ సమ్మాన్ యోజన, కిసాన్ సమృద్ధి యోజన పథకాలు ఉన్నాయని రైతులు వాటిని ఉపయోగించుకోవాలని, వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. రైతులు సమగ్ర వ్యవసాయం పై దృష్టి పెట్టాలని చిన్న సన్నకారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్ల చేపలు పట్టుపురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడుకోగలమన్నారు. సమగ్ర వ్యవసాయ విధానం వల్ల రైతుకు ఒకదానిలో నష్టపోయిన మరొకదానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలుచుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లు ఆయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొందవచ్చు అన్నారు. అక్షరాస్యత ,చట్టపరమైన అవగాహన మరియు ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్నవయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ,పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, బోల్డిగే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.సురేష్ మరియు అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. నాగేశ్వరి మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారి బి. రాజేష్, పంచాయత్ సెక్రటరీ నాగిరెడ్డి, పోలీస్ అధికారి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సైబన్న, పార లీగల్ వాలంటీర్, రూపిక, శారదా ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ధన్వాడ : ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రత పథకాలైన సుకన్య సమృద్ధి యోజన,ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్ సూచించారు.శనివారం ధన్వాడ మండల కేంద్రం లోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాల ఆవశ్యకత, వాటి ఉపయోగం గురించి ప్రజలకు వివరించడం జరిగింది.ఈ పథకాలపై ప్రజలకు ధన్వాడ మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ నందు ప్రభుత్వ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న సామాజిక భద్రత పథకాలైన సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన యొక్క పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పథకాల గురించి పూర్తి సమాచారం కోసం శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో కానీ,ప్రభుత్వ పొందిన బ్యాంకులలో సంప్రదించి పూర్తి వివరాలను పొందవచ్చని తెలిపారు. ఏవైనా సందేహాలు 1098 , 181,14567 యొక్క టోల్ ఫ్రీ నెంబర్ల కు కాల్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్,దన్వాడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజు, సిబ్బంది బేటి బచావో బేటి పడావో పథకం మెంటర్ స్వప్న,శ్రావణి బ్యాంక్ ఖాతా దారులు, మహిళలు యువకులు పాల్గొనడం జరిగింది.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యేబీరం హర్షవర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీటీసీ బెట్టరి రేణుక నాగరాజు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, జొన్నల బొగుడ మాజీ సర్పంచ్ ఇందిరా రవి నాయక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. అనం తరం మండల కేంద్రం లోని కస్తూరిబా కళాశాలలోని బాలికలకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు విష్ణు వర్ధన్ యాదవ్, సత్యనారాయణ మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పం చులు వార్డు మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ అభిమానులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలి : ఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లా పరిధిలోని బ్లూ కోర్ట్స్ పోలీసులకు హెల్మెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలో ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పకుండా ధరించాలని కోరారు. మోటార్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమమని హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధమని రోడ్డు చిన్నదైనా పెద్దదైన పడితే ప్రమాదమే అదమరిస్తే విషాదమే అని అన్నారు. ప్రజలు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని ఎస్పీ కోరారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి నారాయణపేట జిల్లా పరిధిలో ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకున్నా, సీట్ బెల్ట్ పెట్టుకున్న, వాహనాలకు తగిన పత్రాలు లేకున్నా, మైనర్ డ్రైవింగ్ చేసిన, త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపించిన, ర్యాష్ డ్రైవింగ్ చేసిన, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసి ఆర్టీవోకు అప్పగించాలని సూచించారు. జిల్లా పరిధిలోని ప్రజలు వాహనదారులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి నల్లపు లింగయ్య, సీఐ శివశంకర్, ఆర్ఐ నరసింహ, ఎస్సై వెంకటేశ్వర్లు, బ్లూ కోట్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షాలు కూలిన ఇల్లు

ఊట్కూర్ :రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షానికి మండలంలోని వాగులు చెరువులు వర్షం నీటితో అలుగు పారు తున్నాయి మండల కేంద్రమైన ఊట్కూర్ గ్రామ పెద్ద చెరువు కింద వరి పొలాలు పూర్తిగా వర్షపు నీటితో



నిండిపోయాయి. మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ సమీపంలో కాలువ వర్షం నీటితో ఉత్రికంగా పారడంతో సోమేశ్వర్ బండ గ్రామం నుండి మక్తల్ కు వెళుతున్న కారు వాగులో చిక్కుకొని ఓ సైడు ఒరిగిపోయింది అక్కడ ఉన్న గ్రామస్తులు గ్రహించి కారును బయటికి తీశారు సోమేశ్వర బండ మల్లేపల్లి నాగిరెడ్డిపల్లి గ్రామస్తులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది అలాగే బిజ్వర్ గ్రామంలోని గోపాల్ రెడ్డి మట్టి మిద్దె కూలిపోయింది. దీనితో వంట సామాగ్రి పాడైపోయిందని బాధితులు పేర్కొంటున్నాం.

నవతెలంగాణ

జోగులాంబ -గద్వాల

ఆదివారం | సెప్టెంబర్ 01, 2024 | www.navatelangana.com

జూరాల 45 గేట్లు ఎత్తివేత

- కొనసాగుతున్న విద్యుత్ పత్తి
- రోజు రోజు పెరుగుతున్న వరద నీరు



నవ తెలంగాణ - ధరూరు

ఆల్మట్టి నారాయణపూర్ డ్యాముల నుండి భారీ ఎత్తున జూరాలకు వరద నీరు వచ్చి చేరింది. అదే తరుణంలో జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్‌ఫ్లో 3 లక్ష 30 వేల క్యూసెక్కుల, ఒక్క3లక్ష 06వేల 861 క్యూసెక్కుల నీరుని 45 గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ల నుంచి 19వేల 268 క్యూసెక్కుల నీరును పవర్ నుండి వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టులు నీటిమట్టం 318.516 నీటిమట్టం ఉండగా ప్రస్తుతం నీటి నిల్వ 316.770 ప్రస్తుతం కొనసాగుతుంది. ప్రాజెక్టు మొత్తం మీద దిగువ ప్రాంతానికి ఒక్క3 లక్ష 27 వేల 820క్యూసెక్కుల నీరును శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నట్లు పీజీపీ అధికారులు తెలిపారు.

పందులకు నిలయంగా 'గట్టు పాఠశాల'

నవతెలంగాణ - గట్టు



పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని పందులకు నిలయంగా గట్టు జిల్లా పరిషత్ ఉందని పీడీఎఫ్ జిల్లా అధ్యక్షుడు అన్నారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక చాలా ఇబ్బందు లకు గురవుతున్నారు. విద్యార్థు లకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే పాఠశాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలని కోరారు. కాంపౌండ్ వాల్ వెనక భాగము నుంచి పందులు కుక్కలు పాఠశాలలో చేరి విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో పాఠశాల వాతావరణంలో పందులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయన్నారు. గట్టు ప్రభుత్వ పాఠ శాలలో మన ఊరు మన బడి కింద పనులు నత్త నడక కొనసాగుతున్నాయని తెలిపారు. ఆ పనులను వెంటనే వేగవంతం పెంచాలని కోరారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షులు రామిరెడ్డి, నల్లారెడ్డి, భీమేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

వసతి గృహానికి ప్రహారిని నిర్మించాలి

- డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి.
- బీఎస్పీ మండల అధ్యక్షుడు బీ.గోవిందు
- ప్రధాన కార్యదర్శి నరేష్.



నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహనికి ప్రహరిని నిర్మిం చాలని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బి.గోవిందు, ప్రధాన కార్య దర్శి నరేష్ డిమాండ్ చేశారు.శనివారం వారు మల్దకల్ మండల కేంద్రంలోని బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిత్యం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వసతి ఆవరణంలో పిచ్చి మొక్కలు పెరిగాయన్నారు.ఈ పిచ్చి మొక్కల మధ్యలోనే వర్షపు నీరు నిలువ ఉంటుందని ఆరోపించారు.వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులకు వర్షపు నీటి నుండి పిచ్చి మొక్కల నుండి వచ్చే విషసర్పాల నుంచి ప్రమాదం పొంచి ఉందన్నారు. అదేవిధంగా డ్రైనేజీలో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వసతిగృహాల లోని గదులలోకి ప్రవేశించి విద్యార్థులను కుట్టడం ద్వారా సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశా లున్నాయన్నారు.ఆరోగ్యాల దృష్ట్యా వసతి గృహా లలో ఉన్న సమస్యలను అధికారులు స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రోడ్డంతా గుంతలే.. ఆదమరిస్తే ప్రమాదమే



ధరూర్ : కేటిదొడ్డి మండలం నందిన్నె గ్రామం రాయిచూర్ గద్వాల్ మెయిన్ రోడ్ అడుగడుగున గుంతలు ఉండడంతో వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారు.నందిన్నె గ్రామంలో ఊరు ప్రారంభం నుంచి చివరి వరకు అన్ని గుంతలే పేరుకె అంతరాష్ట్ర రోడ్డు ఉన్నప్పటికీ అన్ని గుంతల మాయంగా తయారయింది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో వాహనాలకు, చుట్టు పక్కన గ్రామాల ద్విచక్ర వాహనాలకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మెయిన్ రోడ్ కి వెళ్లాలంటే చాలా భయమేస్తుంది యువకులు గ్రామస్తులు తెలిపారు.

రైతు వేదిక తాగుబోతులకు అడ్డ



గట్టు : గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు వేదికలు రైతులకు ఉపయోగపడుతుందని ఏర్పాటు చేశారు.ఈ రైతు వేదికలలో భాగంగా చాగదోణ గ్రామ పంచా యతీలోని రైతు వేదికలో కొంద రు వ్యక్తులు తాగుబోతులకు అడ్డగా మారిపోయిందని గ్రామస్తులు తెలిపారు. .గ్రామాలలోని విచ్చలవిడిగా బెల్ట్ షాపుల వల్లనే రైతు వేదికలు పాఠశా లలు కాలి ప్రదేశాలను ఇలాంటివి తాగుబోతులకు అడ్డగా మారిపోతున్నాయన్నారు. ఈ వేదికకు అడ్డగా మారిపోయిందన్నారు. గ్రామాలలో పోలీసులు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు

ఉద్యోగ విరమణ అనేది సహజమే

క్రిష్టా : ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కృష్ణ మండల ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన దాసర్ దొడ్డి గ్రామానికి చెందిన పట్వారి నారాయణ ఉద్యోగ విరమణ సభ శనివారం నిర్వహించారు.నారాయణ దంపతులకు ఎమ్మెల్యే సత్కరించారు.అనంతరం ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు నారాయణ దంపతులను శాలువాలు, పూల మాలలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య,ఎంపీఓ విజయలక్ష్మి, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, బంధువులు పాల్గొన్నారు.

మక్తల్‌కు రాకపోకలు బంద్

మాగనూర్: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మగనూర్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ బాబు సూచించారు. సంగం బండ రిజర్వాయర్ నాలుగేట్లు ఎత్తడం వలన డ్యామ్ నీరు ఉధృతంగా ప్రవహి స్తున్నది కావున నేరడగం నుంచి మక్తల్ వెళ్లే ప్రజలు మరియు అడవి సత్యారం నుంచి మక్తల్, అమ్మపల్లి ప్రాంతాలకు వెళ్లే ప్రజలు వేరే ఇతర మార్గాలను ఎంచుకొని వెళ్లాలని సూచించారు.ముఖ్యంగా గ్రామాల్లో ప్రవహించే వాగు లు,చెరువులు నీటి ప్రవాహాల వద్దకు వెళ్లకూడదన్నారు.రహదారులపై ప్రవహి ంచే నీటి ప్రవాహాన్ని ప్రయాణికులు దాటకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ వారిని సంప్రదించాలని కోరారు

ఉపాధ్యాయుల కొరత తీర్చండి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలో నెలకొన్న ఉపాధ్యాయుల కొరత తీర్చాలని ఎంపీ మల్లురవికి ఎంపీఎఫ్ ఫౌండేషన్ మండలి ఇంచార్జి హనిమిరెడ్డి వినతిపత్రం అందజేశారు. జోగులంభ గద్వాల్ జిల్లా కేంద్రంలో షెడ్యూల్ కులాలు-తెగల విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం కు నాగర్ కర్నూల్ మల్లు రవి వచ్చిన సందర్భంగా వడ్డేపల్లి, రాజోలి మండలాల్లో టీచర్ల కొరత, మౌలిక సదుపాయాలు, రవాణా సదుపాయ కల్పనపై మండల కమిటీ ద్వారా వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రెండు మండలాల కన్వీనర్లు విక్రమసింహ రెడ్డి,సుధాకర్, శేఖర్,ప్రభుదాసు, ఫౌండేషన్ మండల ఇంచార్జి హనిమిరెడ్డి పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం చేయాలి : ఎంపీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్ నందు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసులు, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరు సమాజంలో సమాన హక్కులతో జీవించాలనే స్ఫూర్తి కలిగించిందని పేర్కొన్నారు. ప్రతి అధికారి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీలు జరగకుండా బాధ్యతాయుతంగా, పారదర్శకంగా వ్యవహరించాలని, అన్నారు. భూ సమస్యలపై పై ప్రత్యేక దృష్టి సారించి జవాబుదారితనంతో పని చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు వచ్చిన వెంటనే ఎఫ్ఐఆర్ పక్కాగా నమోదు చేయాలన్నారు. తప్పు కేసులు ఉంటే, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కేసులు కచ్చితమైన ఆధారాలతో ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కోర్టు పరిధికి తీసుకెళ్లి,తగు విధంగా రెప్రజెంట్ చేసి దానికి అనుగుణంగా విచారణ జరిపేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21 ప్రకారం పౌరులకు సమాన హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు. ప్రస్తుతం జిల్లాలో 118 పెండింగ్ కేసులు ఉన్నాయని,వీటిని తక్షణమే పరిష్కరి ంచడానికి సంబంధిత శాఖలు సమన్వయం చేసుకుని పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ అధికారులు ప్రతి కేసును చట్టపరంగా సమర్థవంతంగా ప్రతినిధ్యం వహించి, కోర్టులో జడ్జి ముందుకు కేసులను తీసుకెళ్లాలని అన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి నెల టార్గెట్ లు నిర్దేశించుకోవాలని,వాటిని నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలన్నారు.బడ్జెట్ కేటాయింపులు కాంపెన్సే షన్ విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంటామ న్నారు.ప్రజల కోసం ప్రభుత్వ యంత్రాంగం సమన్వయం తో పని చేస్తుందని కలెక్టర్ అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివా సులు మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ కేసుల విషయంలో జీరో టోలరెన్స్ విధానాన్ని అనుసరిస్తామని, వచ్చిన ప్రతి పిటిష న్‌ను రిజిస్టర్ చేయడం జరుగుతుందని, ఆన్లైన్‌లో కూడా పిటిషన్ తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే, పోలీస్ యంత్రాంగం ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కాంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమర్థవంతమైన న్యాయం అందిస్తామన్నారు.అలంపూర్ శాసనసభ్యులు విజ యుడు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరిస్తామని, ప్రజలకు ప్రభుత్వం తరపున అందరికీ తోడుగా ఉండి న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఆర్డీఓ రామ్ చందర్, డిఎస్పి సత్యనారాయణ, ఇన్చార్జి బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ సరోజమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుజిత, ఏపీపీ స్పెషల్ పీసీఆర్ కోర్ట్ విజురేఖ, ఈడీఎస్సీ రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఎ.డి.ఎ సక్రియ నాయక్ , సి సెక్షన్ సుపెర్డిడెంట్ నరేష్, డివిఎంసి మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పూర్తి సహకారం: ఎంపీ మల్లు రవి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ రివ్యూ పై జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి విలేకరులతో సమావేశం లో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తుం దని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు మూడు కేటగిరీలుగా విభజించా మని, కేసు తీవ్రత బట్టి మరియు నష్టపరిహారం వర్గీకరణ కేటగిరీల ఆధారంగా ఒక లక్ష నుండి 8 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు కూడా ఇచ్చారు.జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లడుతూ జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రివ్యూ సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు ప్రతి గ్రామంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ పై సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. 2023 సెప్టెంబర్ నుండి జూన్ 2024 వరకు 27 కేసులు నమోదు అయినవి తెలిపారు.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం, వాటిపై సమీక్ష నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలి

- పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి

సీపీయస్ యూనియన్ వినతి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో శనివారం తెలంగాణ స్టేట్ సీపీయస్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో పాత పెన్షన్ అమలు చేయాలి, సీపీయస్, యూపియస్ ని రద్దు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి చేస్తూ పార్లమెంట్లో మాట్లాడటం గురించి , అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం విధానం రద్దు చేసి,పాత పెన్షన్ విధానం అమలు ప్రకటన చేసే విధంగా చొరవ చూపాలని నాగర్ కర్నూల్ నియోజక వర్గం పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవికి వినతిపత్రం అందజేశారు. మల్లు రవి సానుకూలంగా స్పందించి మా ప్రభుత్వం పాత పెన్షన్ విధానానికి అనుకూలంగా ఉంది కాబట్టి ఎన్నికలకు ముందే మ్యానిఫెస్టోలో ఉంచడం జరిగి ందని తెలిపారు.అంతేగాక కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువస్తున్న యూనిఫైడ్ పెన్షన్ కు వ్యతిరేకంగా ఉన్నామని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు జిల్లా అధ్యక్షులు నాగరాజు , సీపీ యస్ జిల్లా సభ్యులు ఆంజనేయులు, పరుశరామ్, రాఘవేంద్ర , తిరు మలేష్ మొదలగు నాయకులు పాల్గొన్నారు.

మొక్కనాటిన విద్యార్థులు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్లో శనివారం రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా హరితహారం కోసం కృషి చేస్తూ మొక్కలు నాటి అడవుల శాతం పెంచి హరిత విప్లవం కు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్యలు మహేందర్, గోపినాథ్ మరియు విద్యార్థి నాయకులు చిన్న, ఓంకార్, రవి, శ్రీకాంత్, పూజిత, శమీనా, మాధురి తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

- తెలంగాణ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ యం.జగదీశ్వర్
- ఘనంగా జాగృతి కళాశాల 'ఫ్రెషర్స్ డే' వేడుకలు

నవతెలంగాణ- వనపర్తి



విద్యార్థుల్లో పట్టుదల ఆత్మవిశ్వాన్ని పెంపొందించేలా అధ్యాపకులు, ఉపాధ్యాయులు బోధించాలని తెలంగాణ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ యం.జగదీశ్వర్ సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని యం.బి. గార్డెన్ ఫంక్షన్ హాలులో జాగృతి కళాశాల ద్వితీయ విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యం. జగదీశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు స్టేట్ ర్యాంకులు సాధించాలన్నా చదివింది జీవితాంతం గుర్తుంచు కోవాలన్నా వారికి పట్టుదల, ఆత్మవిశ్వాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఆత్మ న్యూనత భావాన్ని వదిలిపెట్టి కసితో, మనస్సు పెట్టి చదవాలన్నారు. అలా చేస్తే సాధించాలేనిది ఏమీ లేదన్నారు. పళ్లు కాచిన చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయని, చెక్కనిదే శిల కలదుపున శిల్పమెలా పుడుతుందనే మాటలను విద్యార్థులు నిత్యం గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం డీఐఈవో అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల వెంట పరుగెత్తకుండా మన దగ్గరలో ఉన్న కళాశాలల్లో చేరి శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అధ్యాపకులు చెప్పిన విషయాలను ఎప్పటి కప్పుడు నెమరు వేసుకుంటూ, సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేసుకుంటూ ముందుకు సాగితే ర్యాంకులు వాటంతటవే వస్తాయన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోనే గత 13 సంవత్సరాలుగా సాధారణ విద్యార్థులతో స్టేట్ మొదటి, రెండవ ర్యాంకులు సాధించామన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా ఎంపీసీలో నాలుగు స్టేట్ ర్యాంకులు (467/470) సాధించామన్నారు. ఉమ్మడి జిల్లాలో ర్యాంకుల్లో సరికొత్త రికార్డులు సాధించామని తెలిపారు. బైపీసీలో 434 మార్కులతో స్టేట్ ర్యాంకు, ఎంఈసీలో 485, సీఈసీలో 469 వంటి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించామన్నారు. మరో గౌరవ అతిథి తెలంగాణ పాలా జనరల్ సెక్రెటరీ మురళీధర్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద వంటి వాళ్లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కష్టపడి చదవడమే విజయ రహస్యమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన మొదటి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులను అతిథులు, కళాశాల అధ్యాపకులు శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు శ్యాం కుమార్,భాస్కర్, సత్యనారాయణ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్

నవ తెలంగాణ- వనపర్తి

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయచంద్ర మోహన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తద్వారా వ్యాధిగ్రస్తులను, వ్యాధి తీవ్రతను తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి ప్రతి శుక్రవారం జిల్లా వ్యాప్తంగా డ్రై డే అనే ప్రత్యేక కార్యక్రమాన్ని విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, లార్వా నియంత్రణ అంశాలపై ప్రజలను చైతన్యం చేస్తున్నామన్నారు. గ్రామ, పట్టణ పంచాయతీలతో పాటు మున్సిపల్ శాఖ సహాయ సహకారాలతో దోమల నివారణకు మూడు యాంటీ లార్వా స్ప్రే బృందాలు, ఫాగింగ్ బృందాలతో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీరు నిల్వ ఉండకుండా సాంస్కృతిక కళాజాత బృందాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ యేడాది 1208 ఫీవర్ కేసులు నమోదయ్యాయి. డెంగీకి 3758 టెస్టులు చేయగా 85 కేసులు నమోదయ్యాయని తెలిపారు. మలేరియాకు 4597 టెస్టులు చేపట్టగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. చికున్‌గున్యాకు 253 టెస్టులు నిర్వహించగా 17 కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నం దున వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించడమైనది. కావున ప్రజలు ఎవ్వరు అత్య వసరపరిస్థితులలో తప్ప బయటకు రాకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 9100901605 కి సంప్రది ంచగలరు అని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.

గట్టు : మండల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకొనవలెను అని గట్టు ఎస్సై కేటీ మల్లేష్ అన్నారు పాతబడ్డ ఇండ్లలో ఎవరైనా నివసిస్తున్నచో వారు కొద్ది రోజులు మీకు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండగలరు స్తంభాల దగ్గరకు మరియు కరెంటు పనిముట్ల దగ్గరకు వెళ్ళరాదన్నారు.ఎక్కడైనా అధిక వర్షాలకు చెరువుల నుండి వాగులు పొంగిపొర్లుతున్నచో వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్లరాదన్నారు.

అక్రమ నిర్మాణాలు తొలగించాలి: గ్రామస్తులు



మరికల్: మండల కేంద్రం లోని రైచూరు వెళ్లే రహదారిలోని పాండ య్య రైస్ మిల్లు వద్ద మరికల్ గ్రామం నుండి ఇబ్రహీంపట్నం గ్రామానికి వెళ్లే రహదారిని ఆక్రమిం చుకొని బిల్డింగు నిర్మాణం చేశారని మరికల్ గ్రామస్తులు ఆర్డిఓకు మధుమోహన్ కు ఫిర్యాదు చేశారు. గతంలో ఇట్టి రహదారికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు కూడా చేపట్టడం జరిగిందని మరికల్ గ్రామస్తులు ఆర్డీవోకు విన్నవించారు.ఇట్టి రహదారి ఉన్నట్లు ఆన్లైన్ ద్వారా పేట ఆర్డిఓకు విన్నవించారు.మరికల్ గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు రహ దారిని మూసివేసిన రహదారిని పునర్ ప్రారంభించాలని ఆర్డిఓని కోరారు. .మరికల్ గ్రామంలో నుంచి ఇబ్రహీంపట్నం గ్రామానికి వెళ్లే ఈ రహదారిపై అక్రమ నిర్మా ణాలు చేసిన వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని మరికల్ గ్రామ స్తులు ఆర్డీవోకు విన్నవించారు.అందుకు పేట ఆర్డిఓ మధుమోహన్ మాట్లాడు తూ ఇట్టి విషయంపై మండల తహసీల్దార్ ద్వారా పూర్తి విచారణ చేపట్టి నోటీసు లు అందజేస్తామన్నారు.

గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్సై

నవతెలంగాణ - గట్టు



గట్టు మండల పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ ఆదేశాల మేరకు గట్టు ఎస్సై కేటీ మల్లేష్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాల్సి వుంటుందని ఇందుకోసం ముందుగా నిర్వహ కులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ %https:// policeportal. tspolice.gov.in% ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు.గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ అదేవిధంగా షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగిం చాలి.మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయకూడదని ఆయన తెలియ చేశారు